సీసీ డ్రైనేజీ కాలువ నిర్మాణానికి భూమిపూజ

చిత్తూరుఅర్బన్: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో నగరంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మేయర్ ఎస్ అముద చెప్పారు. బుధవారం 39వ వార్డు పరిధిలోని గోకులం వీధిలో సీసీ డ్రైనేజీ కాలువ నిర్మాణానికి మేయర్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో వార్డుకు రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గోకులం వీధిలో రూ.5 లక్షలతో సీసీ డ్రైనేజీ కాలువను నిర్మించనున్నట్లు తెలిపారు.

అదాని, అంబానీలకు ఊడిగం చేసే...

మోడీని గద్దె దింపుదాం..!

'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో జిల్లావ్యాప్తంగా నిరసనలు

తిరుపతిలో..

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ / చిత్తూరు అర్బన్, యంత్రాంగం

'అదానీ, అంబానీలకు ఊడిగం చేస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం' అంటూ సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసనలు హోరెత్తాయి. 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో 'క్విట్ మోడీ' అంటూ నినదించారు. తిరుపతి, చిత్తూరు, గూడూరు, సూళ్లూరుపేట, పుత్తూరుల్లో నిరసనలు జరిగాయి.

తిరుపతి హెడ్ పోస్టాఫీసు ఎదుట జరిగిన నిరసనను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ 'మోడీ హటావో... దేశ్‌కీ బచావో' అనే నినాదంతో నిరసనలు చేపట్టామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ధ్వంసం చేస్తూ దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచి పోడుతున్నారని, మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలను విభజించి పాలిస్తున్నారన్నారు. బ్రిటీష్ హయాంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మికుల గొంతు కోసిందన్నారు. 2023లో బడ్జెట్‌లో రైతులకు, వ్యవసాయ కూలీలకు, కార్మికవర్గానికి కోత విధించి, బడా కార్పొరేట్లకు వేలాది కోట్ల రూపాయలను మాఫీ చేసిందన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్లుగా దేశాన్ని పాలించిన బిజెపి నమ్మకద్రోహానికి నిదర్శనం కడప ఉక్కు పరిశ్రమపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ ప్రకటనని అన్నారు. పదేళ్ల తరువాత బిజెపి నేతలు పురిటిలోనే గొంతు నులిమేశారన్నారు. ఆంధ్రుల అభివృద్ధిని, ఆత్మగౌరవాన్ని పాతాళానికి తొక్కేస్తున్నా, పార్లమెంట్ చట్టాలను పాతరేసి ఊరేగుతున్నా బిజెపి నేతలను ప్రశ్నించాల్సిన వైసిపి, టిడిపిలు నిస్సిగ్గుగా వారికి కొమ్ముగాస్తూ ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని మంట గలుపుతున్నారన్నారు. కడప ఉక్కు ఉమైనాపోయినా కేసులు తమ గడప దాటి రాకుండా ఉంటే చాలని అనుకుంటున్నారన్నారు. నరేంద్రమోడీ ముదనష్టపు పాలనకు నిదర్శనం మణిపూర్ ఘటనలని మండిపడ్డారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.మేమలత, రైతుసంఘాల సమాఖ్య జిల్లా నేత మాగంటి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకుంటే నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఏ విధంగా అయితే రైతులు పోరాడారో అదే రీతిలో దేశంలో ఉన్నటువంటి యావత్ ప్రజానీకం మోడీ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ ,నగర అధ్యక్షులు పి మునిరాజా, హాకర్స్ యూనియన్ నగర కార్యదర్శి పి బుజ్జి ,ఆర్టీసీ నాయకులు సి భాస్కర్ ,ఆటో యూనియన్ కార్యదర్శి తంజావూరు మురళి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి చిన్న, ప్రజానాట్యమండలి కన్వీనర్ రాజు , హమాలి యూనియన్ కార్యదర్శి రమేష్, కొర్లగుంట మురళి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో..

గూడూరులో... పోస్టాఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య , ప్రధాన కార్యదర్శి సురేష్ , భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పుట్టా శంకరయ్య , శేఖరా చారి , మధు , గుర్రం రమణయ్య , ముత్యాలయ్య, బి.చంద్రయ్య , కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్ ,ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పామంజి మణి పాల్గొన్నారు.

గూడూరులో..

సూళ్లూరుపేటలో.. బస్టాండ్ వద్ద దాదా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మహాప్రదర్శన నిర్వహించారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం... భారతదేశాన్ని కాపాడుకుందాం అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో బి.పద్మనాభయ్య, డి. రమణయ్య ,కె.లక్ష్మయ్య, సుంకర అల్లెయ్య పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్‌లో.. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల నుంచి దేశాన్ని కాపాడుకుంటే, మోడీ ప్రభుత్వం సంపదనంతా కార్పొరేట్లకు దోచి పెడుతోందన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. ఈ కార్యక్రమంలో కేఆర్ సుబ్రహ్మణ్యం, పి పిళ్ళెయి ,సుధాకర్, రమేష్, మహేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్ : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల సంఘాల పిలుపు మేరకు చిత్తూరు హైవేరోడ్డులో సిఐటియు, ఎఐటియుసి సంయుక్తంగా నిరసన తెలిపాయి. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రన్, ఎఐటియుసి నాయకులు రమాదేవి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై పన్నుల భారాలు మోపుతూ, కార్మికులను బానిసలుగా మారుస్తూ 44 లేబర్ చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తెచ్చారన్నారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చి భూములను కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నించారన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేట్ దోపిడీదారులకు అప్పగించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎస్.నాగరాజన్, వాడా గంగరాజు మాట్లాడుతూ నిరుద్యోగాన్ని, అధిక ధరలను, ఆహార సంక్షోభాన్ని మోడీ ప్రభుత్వం పరిష్కరించకపోగా బలవంతంగా ఐక్యతకు దెబ్బతీసే సిఎఎ, ఎన్ఆర్‌సి, యుసిసి చట్టాలను రుద్దుతోందన్నారు. మోడీ ఏం మాట్లాడాలో, ఏం చేయాలో ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ అజెండానే మోడీ కర్తవ్యమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి.చైతన్య,నాయకులు ప్రసాద్, నాగరాజు, సావిత్రమ్మ, ఏఐటీయూసీ నాయకులు రమాదేవి,చంద్ర,మణి,రఘు తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

చిత్తూరులో..

ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు విఆర్‌జ్యోతి, ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు ఆధ్వర్యంలో చిత్తూరు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. విజయ్‌కుమార్, ఇర్షాద్, శకుంతల, తిప్పక్క పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: దేశంలో మతాల, కులాల మధ్య చిచ్చు పెడుతున్న మతోన్మాద ఆర్ఎస్ఎస్‌ను పెంచి పోషించిన బిజెపిని గద్దె దింపే వరకు పోరాటం సాగించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు పిలుపు మేరకు క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీని గద్దె దించే దేశాన్ని కాపాడుకోవాలనే కార్యక్రమం బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు, జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నూరి ఈశ్వర్, నాయకులు కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు నాయకులు కుమార్ స్వామిరెడ్డి, పాకాల సుబ్రహ్మణ్యం, గుర్రం సుబ్రహ్మణ్యం, ఐద్వా పట్టణ కార్యదర్శి జయంతి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంజి, లక్ష్మయ్య, రాజా, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గిరిజన బిడ్డా చదువుకోవాలి : కలెక్టర్

ఆదివాశీల దినోత్సవ సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : ప్రతి గిరిజన కుటుంబంలోని పిల్లలు బడికి వెళ్లి చదువు కోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, రాష్ట్ర పాల ఏకల చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా, జడ్పీ వైస్ చైర్పర్సన్ రమ్య, మహిళ సంక్షేమ జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ భారతి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్.మూర్తి తో కలసి స్థానిక డిఆర్డీఏ సమావేశం హాల్ నందు నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తన మొదటి పోస్టింగ్ గిరిజన ప్రాంతంలో పని చేయడంవల్ల గిరిజనుల జీవన విధానం, వారి స్థితిగతులు, కుటుంబ పరిస్థితులను అప్పుడే తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి గిరిజన కుటుంబంలోని పిల్లలందరినీ బడికి పంపించి చదివించాలన్నారు. వాళ్లు చదువుకుంటే వాళ్ళ జీవితాలు అభివద్ధి చెందుతాయని వారే మిమ్మలను పోషించగలరని తెలిపారు. ప్రతి గిరిజనుడికీ ఆధార్‌కార్డు ఉండాలన్నారు. ఆధార్ కార్డు లేకుండా ప్రభుత్వ పథకాలు పొందలేని వారు ఉంటే కలెక్టర్ కార్యాలయానికి వచ్చి తెలియజేయాలని, అలాంటి వారి అందరికి ఆధార్ కార్డులు తీసిస్తామన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి మంచి ఆలోచనతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పెట్టడం జరిగిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనేక జబ్బులకు ఉచితంగా వైద్య సేవలు పొందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. విద్య అయితే అంగన్వాడి నుండి విదేశీ విద్య వరకు ప్రభుత్వం అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, విద్య దీవెన, జగనన్న విదేశీ విద్య పథకం ద్వారా విదేశాలలో చదువుకొనే అవకాశం కల్పించదన్నారు. అంతకుముందు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. గిరిజన గురుకుల పాఠశాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సహాయ ప్రాజెక్టు అధికారి (పబ్లిసిటీ) పి.వెంకట్రమణ, ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య, వార్డెన్ హరి నాద్‌రెడ్డి, ముత్తురెడ్డి గోపాల్, పూర్ణిమ, సుమయాబాను, సమాచార శాఖ విశ్రాంతి ఉద్యోగి ఇ. రఘురామ్, డి వి యం సి సభ్యుడు దేవరాజులు, మాలే గిరిధర్, మునీంద్ర నాయక్ పాల్గొన్నారు.

కళ్యాణమస్తు 444 మందికి రూ. 3.60 కోట్లు లబ్ది : కలెక్టర్

వైఎస్ఆర్ కళ్యామణ మస్తు మెగా చెక్కు అందజేస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక వర్గాలు, పేద కుమార్తెల విభిన్న ప్రతిభావంతుల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ కళ్యాణమస్తు/షాదీతోఫా పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందని, ఈ పథకం పేద కుటుంబాలకు ఒక వరమనికలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి మూడవ విడత వైఎస్ఆర్ కళ్యాణమస్తు/షాదీతోఫా క్రింద ఆర్థిక సహాయాన్ని వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ విధానంలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రమ్య, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్ పర్సన్ భారతి లతో పాటు డి ఆర్ డి ఎ పిడి తులసి, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖాధికారి రాజ్యలక్ష్మి, సంబంధింత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కళ్యాణమస్తు/షాదీ తోఫా పథకం ద్వారా రాష్ట్రం లోని ఎస్ సి, ఎస్. టి, బి.సి, మైనారిటీ పేద కుటుంబాలకు చెందిన వధువుల తల్లుల ఖాతాలకు రూ.40 వేలు మొదలు రూ.1,50,000 వరకు అర్హులైన వివాహిత జంటలకు కుల ప్రాతిపదికన వివాహఖర్చుల నిమిత్తం విడుదల చేస్తామన్నారు. మూడవ విడత వై. యస్. ఆర్ కళ్యాణ మస్తు/ షాదీ తోఫా పథకం క్రింద జిల్లాలో 444 మందికి రూ.3.60 కోట్లు లబ్ది చేకూరిందన్నారు.

సామాజిక వర్గాల వారీగా . . .

182 మంది ఎస్ సి లబ్ధిదారులకు రూ.1.85 కోట్లు, 15 మంది ఎస్ టి లబ్ధిదారులకు రూ.15 లక్షలు, 187 మంది బిసి లబ్ధిదారులకు రూ.98 లక్షలు, 52 మంది మైనారిటీ లకు రూ. 52 లక్షలు, భవన, ఇతర నిర్మాణ కార్మికులకు చెందిన ఒకరికి రూ.40 వేలు, 7 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.1.50 లక్షలు మొత్తం 444 మందికి రూ.3.60 కోట్లు లబ్ది చేకూరింది.

'అన్న'లా ఆదుకున్నారు : ఎం.సుమతి, ఐరాల మండలం

సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో సుమతి టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ 'అన్నా నమస్తే, మేం ముగ్గురం ఆడపిల్లలం, మా పేదరికం వల్ల నేను ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లోనే చదువుకున్నాను. మీరిచ్చిన విద్యా దీవెన, వసతి దీవెనతో నా బీఎస్సీ బీఈడీ పూర్తి చేశాను, నాకు తండ్రి లేరు, నా పెళ్ళికి చాలా ఇబ్బందులు పడ్డాను, ఈ స్కీమ్ గురించి తెలియగానే సచివాలయంలో అప్లై చేశాను, నేను ఎలిజబుల్ అయ్యానని తెలిసి సంతోషపడ్డాను, అన్నదమ్ములు లేని నాకు మీరు ఈ విధంగా సపోర్ట్ చేశారు, చాలా థాంక్స్ అన్నా, మా అమ్మకు కూడా అనేక పథకాలు అందాయి, మాలాంటి పేదలు బాగా బతకాలని మీరు పెట్టే స్కీమ్స్ వల్ల మేం సమాజంలో గౌరవంగా తలెత్తుకుని బతుకుతున్నాం, మీకు చాలా రుణపడి ఉన్నాం.

పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమించుకోండి : డిఆర్‌ఒ

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఒ రాజశేఖర్

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారు తమ పోలింగ్ బూత్ స్థాయిఏజెంట్ లను (బి ఎల్ ఏ) నియమించుకుని, బి ఎల్ ఏ, బిఎల్‌ఓ సమన్వయముతో ఓటర్ల జాబితా సవరణ ను సాధ్యమైనంత త్వరలో స్వచ్చీకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు రాజకీయ పక్షాల ప్రతినిధులు సహకరించాలనిడి ఆర్ ఓ ఎన్. రాజ శేఖర్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంజరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణను పూర్తి పారదర్శకతతో సవరణ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశించిందన్నారు. ప్రస్తుతం చేపట్టిన ఇంటింటికి ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియ ను వేగవంతం చేయాలనితెలిపారు. ఓటర్ల జాబితా సవరణ, ఇంటింటికీ ఓటర్ల సర్వే లో ఎక్కడైనా పొరపాటు జరిగినట్లు రాజకీయ పక్షాల ప్రతినిధులు గుర్తిస్తే సంబంధిత పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్ ద్వారా బి ఎల్ ఓ స్థాయిలో పరిష్కరించుకోవచ్చునన్నారు.. జిల్లాలో18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేసి, ఓటు హక్కుకల్పించేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. నూరుశాతం స్వచ్చీకరణతో ఓటర్ల జాబితా రూపొందించు కొనేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

నిర్మాణాలు ప్రారంభించకుంటే పట్టాలు రద్దు: జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఇంటి పట్టాలు పొంది గహనిర్మాణ పనులు మొదలు పెట్టిన వాటిని రద్దు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, గహనిర్మాణ సంస్థ పిడి పద్మనాభంతో కలిసి జిల్లాలో జగనన్న కాలనీలు, ఇండ్ల నిర్మాణాల పనులకు సంబంధించి గృహనిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు, ఎంపీడిఓలతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. జెసి మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా గహాలకు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఇండ్లపట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇంటి పట్టాల పొందిన లబ్ధిదారులు ఇంకా గహనిర్మాణా పనులు చేపట్టలేదని, అలాంటి వాటిని రద్దుచేసి అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

9-30 తేదీల్లో ఆజాదికా అమృత్ మహోత్సవ వేడుకలు

స్వాతంత్ర సమరయోదులు టి. రాజన్‌ను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్, జెడ్పి ఛైర్మెన్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: 'రేపటి మన కోసం .. ఈ రోజును త్యజించి మనకు స్వేచ్ఛ నిచ్చిన వారికి ఋణపడి ఉందాం' అని కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. ఆజాదీ కా అమత్ మహెూత్సవ్ వేడుకల్లో భాగంగా బుధవారం 'నా భూమి - నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం' లో భాగంగా జిల్లా స్థాయి కార్యక్రమం జిల్లా సచివాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రమ్య, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్ పర్సన్ భారతిలతో పాటు జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రదీప్, సైనిక వెల్ఫేర్ అధికారి విజయ్ శంకర్ రెడ్డి, స్వాతంత్ర్య సమర యోధులు టి.సి. రాజన్ లతో పాటు సంబంధింత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా మాత దేశ మట్టికి కతజ్ఞత తెలుపుతూ శిలా ఫలకం ఆవిష్కరించారు.శిలాఫలకం ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆజాదీ కా అమత్ మహెూత్సవ్ వేడుకల్లో భాగంగా శిలాఫలకం ఏర్పాటు చేసుకోవడం, మొక్కలు నాటడం జరిగిందని, స్వాతంత్ర్య సమరయోధుల సమక్షం లో ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన ఎంతో మంది త్యాగధనులను ఈ సందర్భంగా స్మరించుకోవాలని తెలిపారు. ఆగస్టు 9 నుండి 30 వరకు నా భూమి - నా దేశం,నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం ఆజాది కా అమత్ మహెూత్సవ వేడుకలలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు 106 వయసు గల టి.సి రాజన్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న తీరు స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ సభికులకు వివరించారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి యువత అలవరచుకోవాలని తెలిపారు.

'బృందావనం'లో జానపదం

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: చిత్తూరు సంతపేటలోని బృందావనం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ ఎల్ .శైలజ కుమారి అధ్యక్షతన ఉదయం 9:30 గంటలకు మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి వారిచే విద్యార్థులకు బుర్రకథలు ,ఒగ్గు కథలు, హరికథలు ,వీధి నాటకాలు,తోలుబొమ్మలాటలు, చెక్క భజనలు ,పండరి భజనలు, గొబ్బి పాటలు, కోలాటాలు మొదలగు జానపదాలు గురించి అవగాహన కల్పించారు. జానపద గీతాల అవగాహనతో పాటు అమ్మ గొప్పతనాన్ని ,చదువు విలువ, ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణం పరిరక్షణ మొదలగు వాటిపై సంస్థ అధ్యక్ష ,కార్యదర్శులు, గాయకులు రంగాని సహదేవ నాయుడు, కలకట రెడ్డెప్పలు విద్యార్థులకు అవగాహనతో పాటు పాటలు పాడి విద్యార్థులను అలరింపజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ , పాల్గొన్నారు.

రెడ్డప్పను సన్మానిస్తున్న మన సంస్కృతి నిర్వహకులు

ఓటర్ల జాబితా సవరణ వేగవంతం చేయండి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఓటరు జాబితా సవరణకు సంబంధించి డోర్ టు డోర్ సర్వే వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో జెసి పి.శ్రీనివాసులు, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి ఓటర్ జాబితా సవరణ, డోర్ టు డోర్ వేరిఫికేషన్‌పై ఈఆర్‌ఓలు, ఆర్‌డిఓలు, తహశీల్దార్ల, బిఎల్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణకు సంబంధించి డోర్ టు డోర్ వెరిఫికేషన్ వెళ్ళినప్పుడు తప్పనిసరిగా బిఎల్‌ఓలు, బిఎల్‌ఎలను వెంట తీసుకుని వెళ్లాలని తెలిపారు. బిఎల్‌ఓలు ముందుగానే బిఎల్‌ఎలతో మాట్లాడుకుని డోర్ టు డోర్ వెరిఫికేషన్‌కి వెళ్లాలని, బిఎల్‌ఏలు వెరిఫికేషన్‌కు రాకుంటే వారికి వాట్సాప్ ద్వారా, వారి ఇంటికి నోటీసును అతికించాలన్నారు. బిఎల్‌ఓలు వెంట వాలంటీర్స్ గాని మరి ఏఇతరులు గాని తీసుకెళ్లరాదని తెలిపారు. ఫారం 6,7,8 పై పూర్తి అవగాహన కల్గి ఉండాలని, ప్రతిదానికి తప్పనిసరిగా డాక్యుమెంట్‌ను బిఎల్‌ఓ దగ్గర పెట్టుకోవాలని అన్నారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి 2శాతం కంటే ఎక్కువ గానీ, తక్కువగా ఉంటే తహశీల్దార్లు ఒకసారి పరిశీలించుకోవాలని అన్నారు. ఒకే డోర్ నెంబర్లలో 10మంది ఓట్లు ఉంటే మళ్ళీ ఒకసారి వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. ఓటర్ జాబితా సవరణకు సంబంధించి ఏ ఈ ఆర్‌ఓలు తహశీల్దార్ల తో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 80 సంవత్సరాల పైబడిన ఓటర్లు ఎక్కువగా ఉన్నారని, అందులో చనిపోయిన ఓటర్లను తొలగించాలన్నారు. జిల్లాలో జెండర్ రేషియో 995 ఉందని, బిఎల్‌వోలు డోర్ టు డోర్ వెరిఫికేషన్ వెళ్ళినప్పుడు ఎలాంటి ఒత్తిడికి లొంగరాదని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన యువతను ఓటర్ జాబితాలో నమోదు చేయుటకు ఫారం 6 ద్వారా చేయించేటపుడు పుట్టిన తేదీకి సంబంధించి సర్టిఫికెట్లను తీసుకోవాలన్నారు. జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలకు బిఎల్‌ఓలు వెళ్లి ఎంతమందికి ఓటర్ కార్డులు ఉన్నాయని, లేవని గుర్తించి ఇంకా ఓటరుగా నమోదు చేసుకోకుంటే అలాంటి వారిని ఓటరు నమోదు చేయాలన్నారు. వారం లోగా పేపర్ వర్క్ పనులకు సంబంధించి పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర ఎన్నికల అధికారులు ఏ సమయంలోనైనా జిల్లాలో ఎక్కడైనా పర్యటించి వచ్చునని ఓటర్ జాబితా సవరణను పరిశీలించవచ్చునని, ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ జాబితా ను జాగ్రత్తగా తయ్యారు చేసుకొని ఉండాలన్నారు. శనివారం సాయంత్రాని కల్లా ఆఫ్‌లైన్‌లో ఉన్న వాటిని 50 శాతం వరకు ఆన్‌లైన్‌లో అప్‌లోడు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇక 105 పోలింగ్ కేంద్రాల డోర్ టు డోర్ వెరిఫికేషన్ ప్రారంభించలేదని వెంటనే ప్రారంభించాలని సంబందితా తహసీల్దార్లను, బిఎల్‌ఓలను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టరేట్ నుండి చిత్తూరు, నగరి, కుప్పం ఆర్డీఓలు రేణుక, సుజనా, శివయ్య, సిపిఓ ఉమాదేవి, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భవాని, పర్వీన్ బేగం, ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

డీవార్మింగ్ డే పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-యాదమరి: చిన్నపిల్లల్లో నులిపురుగులు నివారణ కోసం నిర్వహిస్తున్న డీవార్మింగ్ టాబ్లెట్స్ పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను బుధవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, సిహెచ్ లక్ష్మీనారాయణ సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల వలన చిన్నారుల్లో రక్తహీనత ఏర్పడుతుందని దానిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజల్ మాత్రలను చిన్నారులకు మింగించే కార్యక్రమాన్ని చేపడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక్క సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఈ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈసందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అనసూయమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: సూపర్ స్టార్ మహేష్ బాబు 48వ పుట్టినరోజు వేడుకలను కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లోకనాథం ఆధ్వర్యంలో బుధవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కట్టకిందపల్లి దళితవాడలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్బుక్లు, పెన్, పెన్సిల్ పంపిణీ చేశారు. అనంతరం పిల్లల మధ్య కేక్ కట్‌చేసి మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా చేసుకున్నారు. మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులుకొంబు రాజేంద్రన్, దీన, ప్రతాప్, వెంకటేష్, కుమార్, మోహన్, ఆనంద్, కెప్టెన్ అనుచంద్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని మేలుమాయి గ్రామంలో బుధవారం మదర్ థెరిసా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలను నాటేకార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల అకాడమిక్ అధికారి రాజేందర్ రెడ్డి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు గ్రామస్తులు ప్రభుత్వ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-నగరి: ప్రైవేటు పాఠశాలలు వినియోగించే వాహనాలను బుధవారం చిత్తూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్‌వి మధుసూదన్‌రావు తనిఖీ చేశారు. వాహనాలన్నింటినీ కేవీకే మైదానానికి రప్పించిన ఆయన తన సిబ్బంది, పోలీసుల సాయంతో ప్రతి వాహనాన్ని నడిపి వాటి కండిషన్ తెలుసుకున్నారు. చిన్నలోపాలున్న వాటిని సరిచేసుకోవాలని యజమానులకు సూచించారు. స్కూల్ వాహనాలు ఎలా వినియోగించాలి, వాటికి ఎలాంటి అర్హత ఉన్న డ్రైవర్లను తీసుకోవాలో తెలియజేశారు. అప్పుడప్పుడూ వాహనాలు తనిఖీలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ఉంటామని కండిషన్‌లో లోపాలుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో అసిస్టెంట్ ఎంవీఐలు శివకుమార్, ప్రసాద్‌వర్మ, పోలీసులు పాల్గొన్నారు.

మామిడి సాగులో సస్యరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-రామకుప్పం: ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి పంటలో కోత అనంతరం యాజమాన్య పద్ధతులపై రామకుప్పం గ్రామసమీపంలోని సైపుల్ల అనే రైతు మామిడితోపులో శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ మధు సూధనరెడ్డి, శాస్త్రవేత్త, రెడ్డి రామ్ ఏరువాక కేంద్రం, చిత్తూరు వారు మామిడి పంటలో కోత అనంతరం యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మామిడి పంటలో కోత అనంతరం చేపట్టే యాజమాన్య పద్ధతులు పైనే పంట దశలో వచ్చే దిగుబడి ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. మామిడి పంటలో సాగు ఖర్చులు తగ్గించే విధంగా రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన సహాయ సంచాలకులు కోటేశ్వర రావు, ఉద్యాన అధికారి డింపు ప్రియా, ఉద్యాన శాఖలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్, వైసీపీ మండల కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, అమత, మధురవాణి, ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను గౌరవిద్దాం

ప్రజాశక్తి-నగరి: స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ జీవితంలోని ప్రతీ రోజు, ప్రతి క్షణం మాతృభూమి కోసం జీవించడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. బుధవారం మండలంలోని బుగ్గ అగ్రహారం గ్రామంలో 'నా దేశం నా మట్టి' నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం 'ఆజాదికా అమృత్ మహోత్సవ్' వేడుకలను శిలాఫలకాలు ఆవిష్కరించి ఆమె ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఈదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులు, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునేందుకు ఈ ఆజాదీకా అమత మహోత్సవ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. పిడికిలి మట్టితోగానీ, మట్టి దీపంతోగానీ పంచ్ ప్రాణ్ ప్రతిష్ట చేసి 75చెట్లతో అమత వాటికను సష్టిస్తూ దేశం కోసం పోరాడే వీరులను, స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబాలను గౌరవించుకుంటామని వివరించారు. దేశభక్తిని చాటే ఇలాంటి కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక, నత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వీరులకు వందనం కార్యక్రమం కింద 1997లో ఉగ్రవాదుల దాడులలో వీరమరణం పొందిన నీలకంఠం సతీమణి నిర్మలను, 2003లో బాంబ్‌బ్లాస్ట్‌లో కుడి కన్ను కోల్పోయిన మాజీ సైనికులు సుబ్రహ్మణ్యంలను మంత్రి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుతో కలిసి సన్మానించారు. కార్యక్రమం ముగింపుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో డ్వామా పీడీ గంగా భవాని, టూరిజం ఈడి మల్ రెడ్డి, నగరి ఆర్‌డిఓ సుజన, ఎన్ఆర్‌జిసి ఏపిడి శోభన్ బాబు, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, హౌసింగ్ డీఈ శంకరప్ప, ఎంఈవో శ్రీదేవి, సీడీపీవో కష్ణవేణి, ఎంపీపీ భార్గవి, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, వైస్ ఎంపీపీలు, మండలాధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యాదమరి: వీరులకు వందనం ఆజాద్ కా అమృత్ మహోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో రాజాధిక అమత్ మహోత్సవ వేడుకల్లో భాగంగా మాతదేశ మట్టికి కతజ్ఞత తెలుపుతూ శిలాఫలకంను మండల అభివృద్ధి అధికారి శివరాజ్ఞ్ ఆవిష్కరించారు. మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయల పరిధిలో నా భూమి.. నా దేశం.. నేల తల్లికి నమస్కారం వీరులకు వందనంలో భాగంగా ఈ నెల 9నుంచి 30వతేదీ వరకు కొనసాగించాలన్నారు. ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బాల, ఈసీ రమ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పం: డాక్టర్ వైఎస్సార్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వెదురుకుప్పంలో బుధవారం మేరీ మాటి - మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. రానున్న 76వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ కళాశాల ప్రాంగణంలో కొన్ని మొక్కలను ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణ శారద, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సి.మంగళ గౌరీ, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని నాటించారు.

సోమల: ఆజాదీకా అమత్ మహోత్సవంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నా మట్టి.. నా దేశం.. కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాలుగు పంచాయతీలలో ర్యాలీలు, విశ్రాంత మిలటరీ ఉద్యోగులకు సన్మానం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమల, ఎస్.నడింపల్లి, వల్లిగట్ల, తమ్మి నాయునిపల్లి పంచాయతీలలో సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శిలాఫలకాలను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించారు.

మామిడి రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-వికోట: జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చింతమాకులపల్లి గ్రామపంచాయతీ కుదవగడ్డ గ్రామంలో మామిడి పంటలు కోతల అనంతరం యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ మధుసూధన రెడ్డి, శాస్త్రవేత్త రెడ్డిరామ్ పాల్గొని రైతులకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి పంటలో కోత అనంతరం చేపట్టే యాజమాన్య పద్ధతులపైనే పంట దశలో వచ్చే దిగుబడి ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. మామిడి పంటలో సాగు ఖర్చులు తగ్గించే విధంగా రైతులకు అవగాహన కల్పించారు. మామిడి పంటలో కోత అనంతరం మామిడి చెట్లకు కొమ్మ కత్తిరింపులు జరపాలని, అనంతరం 1 లీటర్ నీటిలో 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ మాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వినాయకరెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ అమరేంద్ర, వెంచూర అగ్రిటెక్ డైరెక్టర్ పెంచల్ కుమార్, ఉద్యాన సహాయసంచాలకులు కోటేశ్వర రావు, ఉద్యాన అధికారి లక్ష్మీ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కాంట్రాక్ట్ సిబ్బంది జీతాలు పెంపు

ప్రజాశక్తి-వి.కోట: వి.కోట మేనేజర్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి ఆగస్టు నెల నుండి వేతనాలు పెంచినట్లు సర్పంచ్ పిఎన్.లక్ష్మి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న దాదాపు 33మంది కాంట్రాక్ట్ సిబ్బంది గత 20 సంవత్సరాల నుండి సేవలందించడం జరుగుతోందన్నారు. వారికి ప్రస్తుతం రూ.10వేలు నెలసరి వేతనం చెల్లించడం జరుగుతోందని, పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా వారు జీతభత్యాలను పెంచమని కోరడంతో ఈనెల నుండి రూ.2వేలు అదనంగా చెల్లించే విధంగా పాలకవర్గం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈనెల నుండి రూ.12 వేలు వేతనం చెల్లించడం జరుగుతుందని అన్నారు. వేతనాలు పెంచేందుకు సహకరించిన రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి పిఎన్.నాగరాజుకు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సిఐటియు మండల అధ్యక్షుడు గోవిందు హర్షం వ్యక్తం చేశారు.

వార్డు సభ్యులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: వార్డు సభ్యులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఎన్నికల అధికారి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల అభివద్ధి కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని ఎన్నికల అధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నల్లంగాడు రెండవ వార్డు సదకుప్పం, నాలుగవ వార్డు మొగిలివారిపల్లి, రెండవ వార్డు ఖాళీలను భర్తీ చేసేందుకు నామినేషన్లను స్వీకరిస్తున్నామన్నారు. ఎనిమిదో తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ ప్రక్రియ 11న పరిశీలన, 12న తిరస్కరణ, 13న అప్పీలు, 14న ఉపసంహరణ సాయంత్రం అభ్యర్థుల జాబితా ప్రకటన కార్యక్రమం ఉంటుందని ఈనెల 19వ తారీఖున ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు జరుగుతుందని, అదేరోజు ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఎనిమిదో తారీఖున నల్లగాడు వార్డుకు ఒక దరఖాస్తు అందినట్టు ఆయన తెలిపారు.

ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం

సోమల: మండల కేంద్రమైన సదుం సమీపంలోని గార్గేయ నది ఒడ్డుపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణోత్సవం భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా వేద మంత్రాల నడుమ నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించగా భక్తులు ఆడికత్తిక సందర్భంగా పుష్పకాలను తీసుకువచ్చి కోనేటిలో కావిళ్లను చెల్లించి స్వామి వారి మూల విగ్రహాన్ని దర్శించుకున్నారు. తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి స్వామివారి మూలవిగ్రహాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సోమల పురవీధులలో భక్తుల పుష్పకావిళ్ళ ఊరేగింపు సందర్భంగా హరోంహర, వెల్ మురుగా నామాలతో మారు మ్రోగాయి. బుధవారం సోమలలో పలుచోట్ల సామూహిక పుష్ప కావిళ్లను ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మండల కేంద్రమైన సోమల సమీపంలోని బంగారు తిరుత్తని కొండ వద్ద ఆడికత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం సోమల, కందూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలను అందజేశారు. వైద్యాధికారి జయసింహ, సిబ్బంది అమర్నాథ్, కుమార్, శేషు కుమార్, రంజిత్, విజయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లుగీత సంక్షేమ సంఘం అధ్యక్షులుగా చంద్రబాబు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లా ఈడిగ మహాజన సంక్షేమ సంఘానికి అనుబంధంగా ఉన్న చిత్తూరు జిల్లా గీత కార్మికుల సంక్షేమం సంఘ అధ్యక్షులుగా కల్లు గీత వత్తినే నేటికి కొనసాగిస్తున్న గంగాధర నెల్లూరు మండలం వేల్కూరు గ్రామానికి చెందిన ముంగారు చంద్రబాబును నియమించినట్లు బుధవారం ఒక ప్రకటనలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు.

కిక్కిరిసిన సుబ్రమణ్యస్వామి ఆలయాలు

ప్రజాశక్తి-నగరి: నగరి పట్టణంలో బుధవారం ఆడికత్తిక వేడుకలు ఘనంగా జరిగాయి. హరోహర నామస్మరణతో పట్టణం మారుమ్రోగింది. సుబ్రమణ్యస్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసింది. మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం సుబ్రమణ్యస్వామి ఆలయంలో భక్తులు కావళ్లతో క్యూకట్టారు. మున్సిపల్ పరిధి గుడికండ్రిగలోని బోడిగుట్టపై ఉన్న సుబ్రమణ్యస్వామిని మంత్రి ఆర్కేరోజా సోదరులు కుమారస్వామి రెడ్డి దర్శించుకున్నారు. ఎంపీపీ భార్గవి, వైస్‌ఎంపీపీ కన్నియప్ప, మండల నాయకులు కావళ్లతో వెళ్లి స్వామిని దర్శించుకున్నారు.

రామకుప్పం: మండలంలోని బల్ల పంచాయతీ పాలరేవు గడ్డలో ఆడికత్తిక కావళ్ళు ఘనంగా జరిగాయి. బుధవారం బాలమురుగన్ ఆలయంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు కావళ్ళు మూసి మొక్కలు చెల్లించుకున్నారు.

శ్మశానం పేరుతో భూమి లాక్కుంటున్నారు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: దళితుల శ్మశానం పేరుతో సెంటు భూమిలేని తాము సాగు చేసుకుంటున్న డికెటి భూమిని లాకుంటున్నారని పెనుమూరు మండలం గంగుపల్లి దళితవాడకు చెందిన పెద్దబ్బ బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాపోయారు. 40 సంవత్సరాలకు పైగా తమ సాగులో ఉన్న సర్వే నెంబర్ 821/2లో గల 47సెంట్ల భూమిని శ్మశానం పేరుతో మంగళవారం స్థానిక సచివాలయ సిబ్బంది జేసిబితో చదును చేశారని తెలిపారు. తమ భూమి సమీపంలోనే ప్రభుత్వ భూమి ఉందని అందులో స్మశానం ఏర్పాటు చేయకుండా తమ భూమిని లాక్కోవడం ఏమిటని ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులు తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

వార్డు మెంబర్‌కు నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని 89 పెద్దూరు పంచాయతీలో 6వ వార్డు ఎన్నికలకు నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల అధికారి రమేష్ తెలిపారు. బుధవారం పెద్దూరుకు చెందిన సింగారువేలు తన నామినేషన్ పత్రాలను అందించారు. గతంలో ఆరవ వార్డుకు చెందిన ఏలుమలై మరణించడంతో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. గురువారంతో నామినేషన్లు దాఖలు చివరి రోజు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెద్దూరు యూనిట్ ఇంచార్జ్ గజేంద్ర, మాజీ సర్పంచులు రమేష్, కామరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని నాలుగవ వార్డు సభ్యులు ఎన్నిక కోసం బుధవారం ఒక్క నామినేషన్ దాఖలైనట్టు ఇన్చార్జి ఈఓఆర్డి, సోమల పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్ తెలిపారు. గతంలో వార్డు మెంబర్ రామ్ కుమార్ మతి చెందడంతో నాలుగవ వార్డు మెంబర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ జారీ చేయడం నామినేషన్లు స్వీకరించడం చేస్తున్నామని ఇందులో భాగంగా బుధవారం ఒక నామినేషన్ దాఖలైనట్టు తెలిపారు. 19వ తేదీ పోలింగ్ ప్రక్రియ, డిక్లరేషన్ ఫామ్ పంపిణీ జరుగుతుందని తెలిపారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్‌ఎడ్యుకేటర్ సావిత్రి అధ్యక్షతన మహతి ఫౌండేషన్ వారు సహకారంతో బుధవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వరహించడం జరిగింది. ఈసందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారం తినాలని, అంగన్వాడీ సెంటర్‌లో ఇచ్చే పౌష్టికాహారం క్రమం తప్పక తీసుకోవాలని, ప్రతినెల డాక్టర్ పరీక్షలు చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకోవాలని సూచించారు. మహతి ఫౌండేషన్ వారు శాంతకుమారి మాట్లాడుతూ గర్భవతులు పోషకాహారం తింటూ మానసికంగా ప్రశాంతంగా ఉండాలని తెలిపారు. మహతి ఫౌండేషన్ టీం సిహెచ్ ఓ అనూరాధ, సూపర్వైజర్ గోపి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

టమోటా పంటపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లి పంచాయతీ నాగిళ్లవారిపల్లికు చెందిన ఇద్దరు రైతులకు చెందిన టమోటా పంటపై ఏనుగుల మంద దాడి చేయడంతో తీవ్రంగా నష్టపరిచాయి. మంగళవారం అర్ధరాత్రి దాదాపు పది ఏనుగుల మంద నాగిళ్లవారిపల్లెకు చెందిన జి.రెడ్డప్ప నాయుడు, జలజ అనే రైతులకు చెందిన టమోటా పంటపై దాడిచేసి తొక్కి వేయడంతో లక్షల రూపాయల నష్టం వాటిలిందని రైతులు వాపోయారు. కోతకు వచ్చిన టమాట పంట ఏనుగులు తొక్కి నేలపాలు చేయడంతో వాటిని మళ్లీ కాపుకు వచ్చే విధంగా చేయడానికి వేల రూపాయల ఖర్చు అవుతుందని రెడ్డప్పనాయుడు అన్నారు. అదేవిధంగా కొత్తగా నాటిన టమాట మొక్కలను కూడా ఏనుగులు తోకి వేయడంతో తీవ్రంగా నష్టపోయామని మహిలా రైతు జలజ అన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

యువకుని అప్పగింత

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం పెద్దఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు గత నెల ఆరవ తేదీ ఇంటి నుండి బెంగళూరుకు వెళ్లి కూలి పనులు చేసుకుంటానని బయలు దేరాడు. తర్వాత యువకుడి సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ కావడం, ఆచూకీ తెలియకపోవడంతో యువకుడి తల్లి పోలీసులను ఆశ్రయించింది. ఈక్రమంలో ఎస్సై తన సిబ్బందితో యువకుడిని గుర్తించి తల్లికి అప్పగించడంతో ఆమె సంతోషంగా పోలీసులకు కతజ్ఞతలు తెలియజేసింది. ఎస్సై వెంకట నర సింహులు తెలిపిన వివరాల మేరకు... పెద్ద ఉప్పరపల్లి గ్రామంలోని బలజ వీధికి చెందిన అమరావతి కుమారుడు శివ కుమార్ జూలై నెల 6వ తేదీ ఇంటి నుండి బయలుదేరి బెంగళూరుకు వెళ్లి కూలిపనులు చేసుకుంటానంటూ వెళ్ళాడు. ఆ తరువాత కుమారుడికి తల్లి ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ రావడంతో బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో జూలై 14 వ తేదీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువకుడి అదశ్యం కింద కేసు నమోదు చేసి యువకుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నూతన సాంకేతిక విధానాల ద్వారా పోలీసులు సిడి ఆర్ఎస్, ఫోన్‌కాల్స్ ఆధారంగా యువకుడి ఆచూకీని కనిపెట్టి బుధవారం యువకుడి తల్లి అమరావతికి కుమారుడిని అప్పగించారు. తహశీల్దార్ శ్యాంప్రసాద్ ఎదుట శివప్రసాద్‌ను హాజరుపరిచి తల్లి అమరావతికి అప్పగించారు.

యాదవ ఆత్మీయ సమావేశం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పుంగనూరు: ఈనెల 14న నిర్వహించనున్న యాదవ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని మూడ ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ కోరారు. వైసిపి ఆధ్వర్యంలో యాదవుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గస్థాయి యాదవుల ఆత్మీయ సమావేశం పుంగనూరు బైపాస్ రోడ్డు రాంపల్లి సమీపంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈసమావేశానికి నియోజకవర్గంలోని యాదవ కులస్తులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో యాదవులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగలిసిన అవసరం ఉన్నందున సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశానికి రాష్ట్ర పౌరసరఫరా శాఖ మంత్రి కారంపూడి నాగేశ్వర రావు, ఎంపీ బీద మస్తాన్‌రావు, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ జంగా కష్ణమూర్తి యాదవ్, కార్పొరేషన్ చైర్మన్ హరీష్, పార్థసారథి పాల్గొంటారని చెప్పారు. కావున ప్రతి గ్రామం నుంచి యాదవ కులస్తులు ఆత్మీయ సమావేశానికి కచ్చితంగా పాల్గొనాలన్నారు. ఈసమావేశంలో భోజన వసతులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జడ్పిటిసి సభ్యులు జ్ఞానప్రసూన చంద్రారెడ్డి యాదవ్, కౌన్సిలర్ జేఎన్సి నరసింహులు, పాపిరెడ్డి యాదవ్, జయ రాము, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-నగరి: డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, మినీ కార్యకర్త, సహాయకురాలి పోస్టులకు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో గుండ్రాజుకుప్పం దళితవాడ, కరకంతాపురం దళితవాడలోని అంగన్‌వాడీ వర్కర్ పోస్టులకు, టీఆర్ కండ్రిగలోని హెల్పర్ పోస్టుకు, నిండ్ర మండలంలోని ఎలకాటూరు హరిజనవాడలో అంగన్‌వాడీ వర్కర్, శ్రీరామి ఎస్టీకాలనీలో మినీ అంగన్‌వాడీ వర్కర్, నిండ్ర గ్రామంలో హెల్పర్, కార్వేటినగరం మండలం రౌతువాని గుంటలో మినీ అంగన్‌వాడీ వర్కర్, పాలసముద్రం మండలంలో ఈవీడీ పురం హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 8 పోస్టులకు గాను 16 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీశిసు సంక్షేమ శాఖ అధికారి నాగశైలజ, జిల్లా టీకా అధికారి డాక్టర్ రవిరాజు. నిండ్ర తహసీల్దార్ అమరేంద్ర బాబు, వైద్యాధికారి రమేష్, జీడీనెల్లూరు, కార్వేటి నగరం, నగరి సీడీపీవోలు వనితశ్రీ, ఎ.పద్మసునంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE PALAMANER
O.S.NO. 03 OF 2021

BETWEEN:
K. Devarajulu ......Plaintiff
And:
K. Nagarathnamma and 8 others ....Defendants

NOTICE TO THE DEFENDANTS NO. 2,4,6 AND 7

To
2. K. Paramjyothi, aged about 42 years, W/o. Gangadhar and D/o. late. K. Shanmugam.
4. K. Gnananath, aged about 32 yeras, S/o. late K. Shanmugam.
Defendants No.2 and 4 are residing at Maszid Street, Baireddipalli Village, Post and Mandal, Chittoor District, A.P.
6. K. Dhanalakshmi, aged about 32 years, W/o. M. Chandra and D/o. late Varadarajulu.
7. K. Vinodh Kumar, aged about 30 years, S/o. late. Varadharajulu.
Defendants No. 6 and 7 are residing at Door.No.7/80/1, Javukupalyam, Baireddipalli Village, Post and Mandal, Chittoor District, A.P.

Whereas the plaintiff has instituted a suit against you for partition of the suit properties. You are hereby summoned to appear before the above said Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions and the suit is posted to 17.08.2023 for your appearance. Take notice that, in default of your apperance on the day before mentioned the suit will be heard and determined and decided in your absence.

By order of the Hon'ble Senior Civil Judge Court, Palamaner

Sri. Dayasekhar, Advocate, Chittoor
Sri C.S.Ibrahim, Advocate, Palamaner
Advocates for plaintiff.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE PALAMANER
I.A. NO. 12 of 2021, O.S.NO. 03 OF 2021

BETWEEN:
K. Devarajulu ......Petitioner/Plaintiff
And:
K. Nagarathnamma and 8 others ....Respondents/Defendants

NOTICE TO THE RESPONDENTS / DEFENDANTS NO. 2,4,6 AND 7

To
2. K. Paramjyothi, aged about 42 years, W/o. Gangadhar and D/o. late. K. Shanmugam.
4. K. Gnananath, aged about 32 yeras, S/o. late K. Shanmugam.
Defendants No.2 and 4 are residing at Maszid Street, Baireddipalli Village, Post and Mandal, Chittoor District, A.P.
6. K. Dhanalakshmi, aged about 32 years, W/o. M. Chandra and D/o. late Varadarajulu.
7. K. Vinodh Kumar, aged about 30 years, S/o. late. Varadharajulu.
Respondents No. 6 and 7 are residing at Door.No.7/80/1, Javukupalyam, Baireddipalli Village, Post and Mandal, Chittoor District, A.P.

Whereas the Petitioner/Plaintiff has instituted a petition/suit against you for partition of the petition/suit properties. You are hereby summoned to appear before the above said Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions and the Petition/suit is posted to 17.08.2023 for your appearance. Take notice that, in default of your apperance on the day before mentioned the petiton/suit will be heard and determined and decided in your absence.

By order of the Hon'ble Senior Civil Judge Court, Palamaner

Sri. Dayasekhar, Advocate, Chittoor
Sri C.S.Ibrahim, Advocate, Palamaner
Advocates for plaintiff.